

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి


మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం 25 ఫిబ్రవరి 2025


## జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### - డిఆర్ఓకి వినతి పత్రం




మిగతా 5లో

## పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

### : జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



మిగతా 5లో

## రంజాన్ మాసంలో ముస్లింలకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



మిగతా 4లో

- రంజాన్ మాసంలో తాగు నీటి సమస్య, పవర్ సరఫరా అంతరాయం , పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలి.
- మున్సిపాలిటీలలో కమిషనర్లు, గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు ఎంపీవో లు,ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు పనులు పర్యవేక్షించాలి

: జిల్లా అధికారులతో కలెక్టర్ ఎస్పీల సమీక్ష.

## ఖేడ్ ఆర్టీసీ బస్టాండ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : సౌకర్యాలపై అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు ఖేడ్ లోని ఆర్టీసీ బస్టాండ్ ను ఆకస్మకంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలను చుట్టూ తిరిగి, బస్టాండ్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలనారు. ప్రతి బస్సు ఆర్టీసీ బస్టాండ్ కు చేరుకొని ప్రయాణికులను తీసుకెళ్లాలన్నారు.బస్సుల వేళలను ప్రయాణికులకు తెలిసే విధంగా అధికారులను కూడా ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని సాయిబాబా ఆలయం సమీపంలో ఇటీవల నిర్మింపజేసిన సిసి రోడ్లను పరిశీలించారు ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపాలిటీ తాజా మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్, ఆర్టీసీ అధికారులు పాండు, నాయకులు ఏసు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ గవర్నెన్స్ అకాడమిలో వివిధ దేశాల

### సివిల్ సర్వీస్ అధికారులకు అతిధి ఉపన్యాసం : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని నేషనల్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో సౌత్ ఈస్ట్ ఆసియా మరియు ఇండియన్ ఓసియన్ రీజన్ కు సంబంధించిన దేశాల యొక్క సివిల్ సర్వెంట్స్ కు స్థానిక పాలనలో సామర్థ్యాల పెంపు అనే అంశంపై శిక్షణను ను ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ముస్సోరీలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ప్రత్యేక అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను ఆహ్వానించి స్థానిక పాలన లో సమర్థ్యాల పెంపుపై వివిధ దేశాల సివిల్ సర్వెంట్లకు అతిధి ఉపన్యాసం ను



ఇప్పించడం జరిగింది. ఈ సంద్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ మన రాష్ట్రంలో అమలవుతున్న స్థానిక పాలన పై సుదీర్ఘంగా తన అనుభవాలను పంచుకోవడం జరిగిందన్నారు. ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు.వాళ్లందరికీ కొన్ని విలువైన సలహాలు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు.గత సంవత్సరం కూడా జిల్లా కలెక్టర్ బంగ్లాదేశ్ స్థాయి సివిల్ సర్వీస్ అధికారులకు ఢిల్లీ లోమరియు ట్రైనీ సివిల్ సర్వీసు అధికారులు కు ముస్సోరి ఐఏఎస్ అకాడమీ లో అతిథి ఉపన్యాసం ఇస్తూ తన అనుభవాలను పంచుకోవడం జరిగిందని తెలిపారు.

## తునికి శ్రీ నల్ల పోచమ్మ దేవస్థానంలో బహిరంగ వేలంపాట
## వేలం పాట ఆదాయం 27 లక్షల 12 వేలు - షట్టర్స్ వేలం పాట వాయిదా



కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండలంలోనీ ప్రసిద్ధిగాంచిన శ్రీ నల్ల పోచమ్మ దేవస్థానానికి సంబంధించిన వివిధ వ్యాపార సముదాయాల బహిరంగ వేలం పాట మార్చ్ 2025 – ఫిబ్రవరి 2026 సంవత్సరానికి గానూ దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్య నిర్వహణాధికారి వి రంగారావు ఆధ్వర్యంలో సోమవారం నాడు ఆలయ సన్నిధిలో నిర్వహించారు. ఇందులో కొబ్బరి కాయలు, షట్టర్స్, టెంట్ హౌస్, వాహనాల పార్కింగ్ లకు సంబంధించిన వేలం పాట నిర్వహించారు. ఇందులో తునికి గ్రామంతో పాటు మండలం లోని ఆయా గ్రామాల నుండి వచ్చిన వారు పాల్గొన్నారు. కొబ్బరికాయల టెండర్ కు గానూ నలుగురు పాల్గొనగా అందులో తునికి గ్రామానికి చెందిన కుమార్ అనే వ్యక్తి 18 లక్షల 30 వెలు వేల%శీ% పాట పాడి దక్కించుకున్నారు. అలాగే టెంట్ హౌస్ కు గానూ నలుగురు పాల్గొనగా నర్సాపూర్ గ్రామానికి చెందిన పద్మనాభం 8 లక్షల 45 వేలకు పాడి దక్కించుకున్నారు. వాహనాల పార్కింగ్ సంభందించి ముగ్గురు పాల్గొనగా తునికి గ్రామానికి చెందిన ప్రవీణ్ 37 వేలకి వేలం పాట పాడి దక్కించుకున్నారు. ఇదిలా ఉండగా షటర్ లకు సంబంధించి ఎవరు డిపాజిట్ కట్టక పోవడంతో వేలం వాయిదా వేసి తదుపరి వేలం తేదీని తెలుపుతామని ఈఓ రంగారావు తెలిపారు. దేవాలయం చుట్టూ పరిసర ప్రాంతం ఆవరణలో ఉన్న పంట పోలాల్లోజాతర సమయంలో పంటలు పాడై



నష్టం వాటిల్లుతుందని సదరు పంట రైతులు ఎస్ శ్రీనివాస్ రెడ్డి మరియు ఎస్ నరేందర్ రెడ్డి ఆవేదం వ్యక్తం చేసారు. స్పందించిన ఈఓ రంగారావు క్రిత సంవత్సరం ఎలా ఇచ్చామో అలాగే నష్టపరిహారం చెల్లిస్తామని వివరణ ఇచ్చారు కానీ రైతులు నష్ట పరిహారం సరిపోవడం లేదని ఇంకాస్త పెంచాలని రైతులు కోరారు. దానికి పై అధికారులతో చర్చించి తగు న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, వేలం పాట పర్యవేక్షకులు శ్రీనివాస్, ఆలయ మాజీ చైర్మన్లు గోపాల్, మల్లేశం, మాజీ సర్పంచ్ సాయ గౌడ్, తునికి మాజీ ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, ఆలయ సిబ్బంది రాజు, అశోక్ , శివప్ప మరియు గ్రామస్థులు మండల ప్రజలు పాల్గొన్నారు.

## బాధితుడికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గం మండల్ వలుగుతాండకు చెందిన నేనావత్ శంకర్ నాయక్ ఇల్లు ఇటీవల అగ్ని ప్రమాదానికి గురి కావడంతో దానికి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కృషిచేసి ప్రభుత్వం తరపున వచ్చిన 41,100 రూపాయల నష్టపరిహారం చెక్కును లబ్ధిదారునికి సోమవారం అందజేసి మరియు వారి ఖర్చుల కొరకు కొంత ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట కూతురు బిఆర్ఎస్వి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహారెడ్డి శ్రేయ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్, నాయకులు వెంకట్, చింటూ నరేష్, గౌరీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో ఉచిత చికెన్, ఎగ్ మేళ

**- 200 కేజీల చికెన్ కర్రీ- 2000 కోడిగుడ్లు ఉడకబెట్టిన ఉచితంగా పంపిణీ**

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ కార్యాలయం ముందు సోమవారం బర్డ్ ఫ్లూ వ్యాధి సోకి వైరస్ ద్వారా కోళ్లు చనిపోతున్నాయని సోషల్ మీడియాలో వదంతులు ప్రచారం కావడంతో ఏకంగా ఫౌల్ట్రి వ్యాపారం పూర్తిగా దెబ్బతినడం వల్ల ప్రజల్లో నెలకొన్న అపోహ తొలగించేందుకు సోమవారం సాయంత్రం తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం ఎదుట రోడ్డుపై టెంట్ వేసి 200 కేజీల చికెన్ కర్రీ వండి, 2వేల కోడి గుడ్లు ఉడకబెట్టి ఉ చితంగా పంపిణీ చేశారు. వెంకాబ్ చికెన్ ఫౌల్ట్రి ఆధ్వర్యంలో ప్రజల్లో నెలకొన్న అపోహలు తొలగించేందుకు ఉచిత మేళ నిర్వహించారు. వంద డిగ్రీల ఉ ష్ణోగ్రత లో చికెన్ కర్రీ వండి పెట్టడం వల్ల ఎలాంటి వైరస్ సోకదని శాస్త్రీయంగా అధ్యయనం చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. దీనితో పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి చికెన్ కర్రీ బాయిల్డ్ ఎగ్స్ కడుపునిండా ఆరగించి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వేంకటేశ్వర హ్యాచరీస్ ప్రైవేట్ లిమిటెడ్ గజ్వేల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఉచిత చికెన్, ఎగ్ మేళ నిర్వహించారు. ఈ




కార్యక్రమంలో మేనేజర్ కనకారెడ్డి, మరియు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఏ వన్ చికెన్ సెంటర్ యజమాని రవీందర్ రెడ్డి తోపాటు చికెన్ సెంటర్ ల యజమానులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతుల

**కళ్యాణోత్సవం భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు**

**కార్యనిర్వాహణాధికారిని ఎన్ లావణ్య**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: శ్రీ సిద్ధి గణపతి దేవస్థానం రుద్రారం గ్రామం మహాశివరాత్రి పురస్కరించుకుని శివాలయంలో ప్రత్యేక అభిషేకం మరియు ప్రత్యేక అలంకరణ మధ్యాహ్నం అన్నసంతర్పణ మరియు లోక కళ్యాణార్థం సాయంత్రం 6 గంటలకు శివపార్వతుల కళ్యాణోత్సవం జరుపబడును అనంతరం శ్రీ స్వామివారి తీర్థప్రసాదం వితరణ జరుపబడును ఇట్టి కార్యక్రమం ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మరియు కమిషనర్ శ్రీధర్ బాబు ఆదేశాలు మేరకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు వైద్యం అన్నసంతర్పణ మరియు ఇట్టి కార్యక్రమాలు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఆధ్వర్యంలో జరుపబడును ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు. ఇట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారిని ఎన్ లావణ్య తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని స్ఫూర్తిగా తీసుకోవాలి జిఎంఆర్
## ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గ మండలంలోని రుద్రారం గ్రామంలో సోమవారం అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుఱ్ఱపు మచ్చేందర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయాలను పురస్కరించుకుని సమానత్వం, విద్య, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై మాట్లాడారు. గ్రామ అభివృద్ధికి, సామాజిక సమానత్వానికి అంబేద్కర్ స్ఫూర్తిగా నిలిచారని నాయకులు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు తదితర నాయకులు పాల్గొన్నారు ఈ





కార్యక్రమంలో వారి వెంట రాష్ట్ర ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి నాగలిగిద్ద మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ పండరి యాదవ్, రుద్రారం తాజా మాజీ సర్పంచ్ ప్రభాకర్, నాల్లిమిట్ తాజా మాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి, కంగ్టి మండల పార్టీ అధ్యక్షులు గంగారాం, రిటైర్డ్ టీచర్ సామెల్ ఓయూ విద్యార్థి శ్రీనివాస్, వినోద్ పటేల్, విట్టల్ రెడ్డి భీమ్ ఆర్మీ అధ్యక్షులు తుకారం, శ్రీనివాస్, రమేష్, జైపాల్ రత్నయ్య, మచ్చందర్, సుదర్శన్ సురేష్, తుకారాం, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని యాచకుడు మృతి



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం మాదారం గ్రామ శివారులో గుర్తుతెలియని వృద్ధ భిక్షాటన చేసే వ్యక్తి మృతదేహాన్ని గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సిఐ ఎం.రవీందర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని విచారించగా దాదాపు (60) నుంచి( 65) మధ్య వయసు గల వృద్ధుడు భిక్షాటన చేసే వ్యక్తిగా గుర్తించి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పటాన్చెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మధ్యప్రదేశ్ మైహార్ శారదా దేవి శక్తి పీఠంని దర్శించుకున్న రాయికోడ్ మండలం
## బీఆర్ఎస్ యువనాయకుడు దాడువై పవన్ కుమార్ అలాగే తాజా మాజీ సర్పంచ్ లక్ష్మి అనిల్ కుమార్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్: మధ్యప్రదేశ్లోని భోపాల్ సమీపంలో ఉన్న సాత్నా జిల్లాలో మైహార్ శారదా దేవి అమ్మ వారు కొలువై ఉన్నారు. అమ్మ వారి ఆలయం త్రికూట్ అనే కొండల మధ్య ఉంది. ప్రతి సంవత్సరం శారదా దేవిని దర్శించుకునేందుకు వేల సంఖ్యలో భక్తులు మైహార్ గ్రామానికి వస్తారు అని బీఆర్ఎస్ యువనాయకుడు. దాడువై పవన్ కుమార్ తెలియజేసారు. మైహార్ ప్రాచీన శిలాయుగం నాటిది 1778 లో జోగి వంశం స్థాపించింది. 19వ శాతబ్దం ఈ రాష్ట్రం బ్రిటిష్ ఇండియా రచరిక రాష్ట్రంగా మారింది అని పవన్ కుమార్ అన్నారు. ఈరాష్టం 407 చదరపు మైళ్ళు 1,050 కిమీ విస్తీర్ణంలో ఉంది అని పవన్ కుమార్ అన్నారు. మైహార్ శారదా దేవి శక్తి పీఠం దర్శించిన వారిలో తాజా మాజీ సర్పంచ్ లక్ష్మి అనిల్ కుమార్. సంగమేశ్వర్. గంగాధర్. సంతోష్. నాగశెట్టి. ఆనంద్ కుమార్ తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయికి అవార్డు పొందిన విద్యార్థిని అనాన్యను సన్మానించిన దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

దుబ్బాక/ అక్బర్ పేట భూంప ల్లి సూర్య మేజర్ న్యూస్: మండల పరిధిలోని బేగం పేట గ్రామానికి చెందిన కడవెరుగు అనన్య కడవెరుగు నాగరాజు కూతురు ఖజీపూర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతూ తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయస్థాయిలో పంజాబ్ రాష్ట్రంలో జరిగిన నెట్ బాల్ పోటీలలో జాతీయ స్థాయి అవార్డు పొందింది. ఆ విద్యార్థినిని దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి శాలువతో సత్కరించి అభినందించారు. చదువు తో పాటు వివిధరకాల క్రీడలలో పాల్గొని విజయం సాధించడంతో తల్లిదండ్రులలో పాటు ఉపాధ్యాయులకు మంచి పేరు దక్కుతుందన్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### - పదవ తరగతి 2010ు 2011 బ్యాచ్ - ముస్త్యాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన వేడుకలు

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో ఘనంగా, అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 2010ు2011 పదవ తరగతి విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. పూర్వ ఉపాధ్యాయులను పూలదండలతో, శాల్వాతో, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయుల్ని గుర్తు చేస్తూ పూర్వ విద్యార్థులు చక్కటి సందేశాన్ని అందించారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులను ప్రస్తుత పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా, అత్యంత వైభవంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు, ప్రస్తుత పాఠశాల ఉపాధ్యాయులు,



పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన... దుబ్బాక నియోజలికవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి...



దుబ్బాక/ అక్బర్ పేట భూంపల్లి సూర్య మేజర్ న్యూస్: మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్వేయగారి శ్రీనివాస్ గౌడ్ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఆర్థిక సాయం అందజేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ జిల్లా నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి చెరుకు అమర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు రెడ్డి బాల్ నర్సు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీగల స్వామి గౌడ్ మంతూరి బాబు గాజుల రమేష్, ఎండి అజిత్ దుబ్బాక భాను గౌడ్ బాలయ్య, బాల్తే వెంకటేశం భూంపల్లి భీమ్ రావు నిజాముద్దీన్ ఎండి తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కను ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కను ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని , డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మెదక్ కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లో పలువురు ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లాలో 118 ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించాల్సి ఉండగా ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కలెక్టరేట్ ఆవరణలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లో 65 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఓటింగ్ పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఓటింగ్ వివరాలను నోడల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ నవీన్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



## నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం

బెజ్జంకి,సూర్యన్యూస్: కరీంనగర్,అదిలాబాద్,మెదక్,నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వూట్కూరు నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మానకొండూరు నియోజకవర్గం కోఆర్డినేటర్ గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం మండలంలోని ఆయా పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం వచ్చిన కొద్ది రోజుల్లోనే ఉద్యోగాలు కల్పించి నిరుద్యోగులకు బాసటగా నిలిచిందన్నారు. పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపిస్తే నిరుద్యోగులు,పట్టభద్రుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,ఆలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్,ఏఎంసి వైఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,ఆయా అనుబంధ విభాగాల నాయకులు లింగాల శ్రీనివాస్,శానగొండ శరత్,కర్రావుల



సందీప్,రాములు,బండిపెల్లి రాజు,మచ్చకుమార్,ఇస్కిల్ల ఐలయ్య,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పారిశ్రామిక వాడలో నేడు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడిఈ మాధవరావు, ఏ ఈ రామకృష్ణ రెడ్డి తెలిపారు. బొల్లారం సబ్ స్టేషన్ 3 లోని గాంధీనగర్, జ్యోతి నగర్, అదేవిధంగా సబ్ స్టేషన్ 4 లో కొత్తగా సబ్ స్టేషన్ మరమ్మత్తులు చేపడుతున్న కారణంగా ఓల్డ్ విలేజ్, జ్యోతి నగర్ ట్యాంక్ ఏరియా, అదాసద్ బీసీ కాలనీ ఓల్డ్ విలేజ్ ఎస్సీ కాలనీ గోప్ ఏరియా, జ్యోతి ఏరియా, బస్టాండ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వినియోగదారులు, పారిశ్రామికవేత్తలు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆస్తిపన్ను వసూళ్లలో దూకుడు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలో ఆస్తి పన్ను వసూళ్ల ప్రత్యేక ప్రక్రియ నిరాటంకంగా సాగుతోందని మున్సిపల్ కమిషనర్ పి.మధు-సూదన్ రెడ్డి అన్నారు సోమవారం నాటికి 67.60% శాతం ఆస్తి పన్నులు వచ్చాయని తెలిపారు. బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి టాక్స్ వసూలు చేస్తున్నట్లు తెలిపారు.పన్నుల చెల్లింపుల్లో నిర్లక్ష్యంగా ఉన్న బకాయిదారులకు గుర్తించి నోటీసులు అందించి అప్పటికి చెల్లించకుంటే మున్సపాల్ చెట్టం ప్రకారం నోటీసుల ద్వారా ఆస్తులు జప్తు చేస్తామని హెచ్చరించారు. కాగా మున్సిపాలిటీలో నాటికి నేటికి పెద్ద ఎత్తున గృహాలు, కొన్ని పరిశ్రమలలో షెడ్లు నిర్మాణాలు జరిగాయని, దీంతో పన్ను చెల్లింపు దారులు అసెస్మెంట్లు లేకుండానే పాత పద్ధతిలోనే పన్ను చెల్లింపులు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని స్థానికుల నుంచి ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. మున్సిపాలిటీ కి వచ్చే ఆదాయ వనరులను అధికారులు సక్రమంగా వసూలు చేస్తూ పట్టణాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన బీరప్ప స్వామి కామారతి దేవిల కళ్యాణ మహోత్సవానికి సోమవారం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతుని కోరుకున్న మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి కూతురు యువ నాయకురాలు శ్రేయ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ సాయి రెడ్డి, మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జగదీశ్వర చారి, ఉప సర్పంచ్ రామచందర్ రావు, నాయకులు ప్రవీణ్ రెడ్డి, సంతోష్, బీరప్ప, రాజు నర్సింలు, మచ్చేందర్, చింటూ నరేష్, గౌరీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో ముస్లింలకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

✦ రంజాన్ మాసంలో తాగు నీటి సమస్య, పవర్ సరఫరా అంతరాయం , పారిశుధ్య సమస్య తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలి. ✦ మున్సిపాలిటీలలో కమిషనర్లు, గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు ఎంపీవో లు,ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు పనులు పర్యవేక్షించాలి : జిల్లా అధికారులతో కలెక్టర్ ఎస్పీల సమీక్ష.

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి... ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ ఉపవాస దీక్షలు మార్చ్ 02, 2025 నుండి ప్రారంభం కానున్న దృష్ట్యా ముస్లింలు ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. మార్చ్ 02, 2025 నుండి రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు , ఎస్పీ రూపేష్, ముస్లీమ్ మైనార్టీ పెద్దలు , జిల్లా అధికారుల తో కలిసి రంజాన్ మాసం ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ముందుగా ముస్లీమ్ మైనార్టీ పెద్దలతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముస్లింలు పవిత్రంగా భావించే



రంజాన్ మాసంలో వారికి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటి సరఫరా సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఈద్గాలు మసీదులు ఉన్న ప్రాంతాలలో వెంటనే శానిటేషన్ పనులు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలు , పట్టణాలు లో తాగునీటి సమస్య తలెత్తకుండా గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం అధికారులు మిషన్ భగీరథ అధికారులు అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. పైప్ లైన్ లీకేజీలను గుర్తించి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్లకు వెంటనే అవసరమైన మరమ్మతులు చేపట్టాలన్నారు. ఈద్గాలు, మసీదు లు ఉన్న ప్రాంతాలలో శానిటేషన్ సమస్య తలెత్తకుండా అవసరమైన రకాల చర్యలు చేపట్టాలన్నారు. దోమలనివారణకు గ్రామాలు , పట్టణాలలో ఫాగింగ్ చేయాలనీ అన్నారు , తాగునీటి సమస్య ముందుగానే గుర్తించి పరిష్కరించాలని , పైపులైన్ మరమత్తులు ఉంటె అట్టి విషయాన్ని ప్రజలకు ముందుగా తెలియజేయాలని మిషన్ భగీరథ్ అధికారులను , మునిసిపల్



అధికారులను ఆదేశించారు . వంటగ్యాస్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరా సఖ అధికారులను ఆదేశించారు .ఈద్గాలు ,మసీదు ప్రాంతాలను శుభ్రపరచాలని రంజాన్ మాసంలో రాత్రి సమయాలలో వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు . పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవసరమైన నిఘా ఏర్పాటు చేసి అవాంఛనీయ సంఘటన జరగకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో, గ్రామీణ ప్రాంతాలలో ఇఫ్తార్ విందులు జరిగే ప్రదేశాలలో శానిటేషన్ సమస్య తలెత్తకుండా అవసరమైన పెద్ద డస్ట్ బిన్లను ఏర్పాటు చేసి వెంటనే చెత్తను తొలగించేలా మున్సిపల్ ,పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకొని శానిటేషన్ సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు . ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ మాసం ఉపవాస దీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగిన ప్రభుత్వం తరపున అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎస్పీ రూపేష్ , అదనపు ఎస్పీ సంజీవ్ రావు , జడ్పీసీఈఓ జానకిరెడ్డి , జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి దేవుజా, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా , ముస్లీమ్ మతపెద్దలు జిల్లాలోని ఆర్ డి ఓలు, వివిధ మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు , ఎంపీవోలు , జమైత్ ఉల్మ ప్రెసిడెంట్ ముఫ్తి అస్లాం సుల్తాన్ సాహెబ్ , శుభా నషా వా ఇషాత్ జమాతే ఇస్లామీ హింద్ ఇంచార్జ్ అథెర్ మొహియుద్దీన్ షాహిద్ సహాబ్ , ఇషాత్ జమాతే ఇస్లామీ సభ్యులు షేక్ మెహబూబ్ , నుమయిందా కౌన్సిలర్ & జనరల్ సెక్రిటర్ యాకూబ్ సాహెబ్ , అబ్దుల్ మన్నన్, ముస్లీమ్ మైనార్టీ పెద్దల, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు .

## ఎమ్మెల్సీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారులు / కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: ఈనెల 27వ జరగనున్న గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం సంగారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ కోసం ఎంతమంది ఓటర్లు దరఖాస్తు చేసుకున్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం 12 ద్వారా 74 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేశారని పోస్టల్ బ్యాలెట్ పేపర్ నోడల్ అధికారి బాలరాజు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 8 మహిళలు , 66 మంది పురుష ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని అనుసరించి శాసనమండలి ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్స్ ఎన్నికలలో ఎన్నికల విధులలో ఓటు హక్కు వినియోగించుకోలేని ఉద్యోగుల సౌకర్యార్థం ఈ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు . ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసారు . పోలింగ్ సమయం ముగిసేవరకు 60 మంది ఉద్యోగులు తమ ఓటును వినియోగించుకున్నారు . ఓటు వేసిన పోస్టల్ బ్యాలెట్ పత్రాలను సురక్షితంగా భద్రపర్చాలని ఎన్నికల అధికారులను ఆదేశించారు . ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీందర్ రెడ్డి, ఎన్నికల సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

## నార్కోటిక్స్ డాగ్స్ తో పోలీసుల తనిఖీలు

మద్దూరు/మేజర్ న్యూస్: మద్దూరు మండల కేంద్రంలోని కిరాణా షాప్ లలో హొటల్స్ లలో అనుమానిత ప్రదేశాలలో నార్కోటిక్స్ డాగ్స్ తో మద్దూర్ పోలీసులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ ఐ నర్రా విజయ్ కుమార్ మాట్లాడుతూ కిరాణా షాప్ లలో అనుమానిత ప్రదేశాలలో నార్కోటిక్స్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. గ్రామాలలో ఎవరైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తే వెంటనే 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. చట్ట విరుద్ధమైన చర్యలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ సిబ్బంది కానిస్టేబుళ్లు అజయ్ కుమార్, శ్యాంసుందర్ రావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాలలో సురక్షా లెన్స్ మార్ట్- అప్టీకల్స్ ప్రారంభం

-ముఖ్య అతిధిగా పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి



చేర్యాల మెజర్ న్యూస్ : చేర్యాల పట్టణం కేంద్రంలోని అంగడి బజారు, వాటార్ ట్యాంక్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన సురక్షా లెన్స్ మార్ట్ మరియు అప్టీకల్స్ ను సోమవారం జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్బంగా యాజ మాన్యంకు ఎమ్మెల్యే పల్లా శుభాకాంక్షలు తెలిపారు.

## గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు చేర్యాల ఎస్. ఐ. నీరేష్



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండలం లోని దొమ్మాట గ్రామాన్ని సందర్శించిన చేర్యాల ఎస్. ఐ. నీరేష్ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలని సూచించారు.సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు.గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు యువకులు పాల్గొన్నారు.

## మక్తలక్ష్మాపూర్ లో శివాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



పెద్ద శంకరంపేట్: మేజర్ న్యూస్ పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మక్త లక్ష్మాపూర్ లో నూతనంగా నిర్మించిన శివాలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం లో సోమవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో లక్ష్మాపూర్ మాజీ ఎంపీటీసీ స్వప్న శ్రీనివాస్.. నాయకులు పెరుమాండ్ల గౌడ్.. అంజిరెడ్డి గోవిందరావు పోచయ్య సత్యనారాయణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రన్నింగ్ విభాగం లో జాతీయ స్థాయికి ఎంపికైన టీచర్ నర్సింలును శాలువాతో సన్మానం చేసి మేమొంటో అందజేసిన : హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: దుబ్బాక మండల పరిధిలోని ఎ. నర్సింలు ఎస్జీటీ టీచర్ గా రామక్కకపేట ప్రాథమిక పాఠశాల హరిజనవాడ లో ఎస్ జి టి టీచర్ గా విధులు నిర్వహిస్తూన్న నంగునూర్ మండల పరిధిలోని పాలమాకుల గ్రామానికి చెందిన ఏ నర్సింలు గత నెలలో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఆటల్లో తెలంగాణా రాష్ట్రం నుండి రన్నింగ్ విభాగంలో 400 మీటర్స్ లో జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది. అందులో భాగంగా ఈ నెల ఫిబ్రవరి 19,20,21 తేదీలలో హర్యన లోని చండీఘర్ లో జరిగిన జాతీయ పోటీల్లో పాల్గొన్నారు. తెలంగాణా నుండి జాతీయ స్థాయికి ఎంపిక కావడం తో పిబ్రవరి 21న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తో చండీఘర్ లోని రాజ్ భవన్ లో జరిగిన ములకత్ లో భాగంగా సంతోషాన్ని వ్యక్తం చేసిన గవర్నర్ దత్తాత్రేయ.ఆయన టీచర్ నర్సింలు ను అభినందిస్తూ శాలువా మెమోంటో తో సత్కరించడం జరిగిందన్నారు. మున్ముందు ఇంకా మంచిగా రాణించాలని ఏదైనా సమస్యలుంటే నా దృష్టికి తీసుకుని రావాలని కోరార న్నారు. ఇక్కడ ఫుడ్



వెదర్ కి అలవాటు కావాలంటే కొద్దిరోజుల ముందే వచ్చి ఇక్కడ శిక్షణ పొందాలని సూచించారని తెలిపారు.


# జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి : డిఆర్ఓ కి వినతి పత్రం

సంగారెడ్డి. మేజర్ న్యూస్...జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డిఆర్ఓ పద్మజారాణి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయి. అనేక ఒడిదుడుకుల మధ్య విలేఖరి వృత్తిబాధ్యతలు నిర్వహిస్తున్నారు. చాలీచాలని వేతనాలతో బతుకులీడుస్తున్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. కనీస సమస్యలను పరిష్కరించకుండా ఏండ్ల తరబడి జాప్యం చేస్తున్నాయి అని అన్నారు.టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కార్యదర్శి సీలంకోటి సురేందర్ మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ సోమవారం రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది అని. అందులో భాగంగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు.జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు: 1). ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలి. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రీవ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలి. జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. లేకపోతే కొత్త విధానం ద్వారా ఇండ్లస్థలాలు ఇవ్వాలి. 2). కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలి. ఉద్యోగుల మాదిరిగా అమలుచేయాలి. జర్నలిస్తుల కంట్రిబ్యూషన్ ను ప్రభుత్వమే భరించాలి. ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా చొరవ తీసుకోవాలి. 3). కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైంది. ఇప్పటికే రెండుసార్లు వాయిదా వేసింది. వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలి. 4)



ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలుచేయాలి. 5). రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలి. ఇందుకోసం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలి జిల్లా అధ్యక్షులు, జిల్లా కార్యదర్శిలు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా ఉపాధ్యక్షులుమేకల కృష్ణ. పబ్బతి సంతోష్, మణికొండ బస్వరాజ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలియా నవీన్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులుఎం.శరత్ బాబు సంగారెడ్డి డివిజన్ అధ్యక్షులుఎన్. రాజు గౌడ్ డివిజన్ కార్యదర్శి,సిహెచ్. రాజు,పటాన్ చెరు డివిజన్ అధ్యక్షులు బాధిని శ్రీనివాస్,డివిజన్ కార్యదర్శి కొత్తకొండ సత్యం,సభ్యులు, నరేందర్ రెడ్డి, కృష్ణ గౌడ్, దేవదాస్, రవి, అనిల్, వీరేశం, అనిల్, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

# కుంభమేళా నుంచి వస్తూ రోడ్డు ప్రమాదం : దంపతుల మృతి




సంగారెడ్డి మేజర్ న్యూస్... కుంభమేళా సందర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరిగేషన్ డీఈ వెంకటరామిరెడ్డి, అతని భార్య విలాసిని దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటనతో సంగారెడ్డి పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో విషాద ఛాయలు అలముకున్నాయి.వివరాల్లోకి వెళ్తే, న్యాల్కల్ మండలం చెందిన వెంకటరామిరెడ్డి ప్రస్తుతం సంగారెడ్డి పట్టణంలోని ఆదర్శనగర్లో నివాసం ఉంటున్నారు. ఇరిగేషన్ శాఖలో ఏఈగా చేరిన ఆయన నారాయణఖేడ్, జహీరాబాద్, సంగారెడ్డి ప్రాంతాల్లో విధులు నిర్వర్తించారు. కుంభమేళా సందర్శనానికి వెళ్లిన దంపతులు తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయారు.ఈ వార్త తెలిసిన వెంటనే బంధువులు, స్నేహితులు, సహచర ఉద్యోగులు విషాదంలో మునిగిపోయారు. ఆదర్శనగర్ కాలనీలో కుటుంబ సభ్యుల రోదన మిన్నంటింది. వారి మరణం బాధాకరమని సన్నిహితులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

# కోటి రుద్రాక్షలింగానికి ప్రత్యేక అభిషేకాలు

సంగారెడ్డి మేజర్ న్యూస్: ఫసల్వాది సమీపంలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో కోటి రుద్రాక్షలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శివలింగానికి సోమవారం వైభవంగా అభిషేక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమం విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. వామదేవ తార్చన అభిషేకంతో ప్రారంభమైన ఈ విశేష పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఓం నమశ్శివాయ అంటూ భక్తులు నామస్మరణ చేసి భక్తి భావంతో శివార్చన చేశారు. ఆలయ పరిసరాలు శివ నామస్మరణతో మార్మోగాయి. ప్రత్యేకంగా జరిగిన అభిషేకాలు, శివ పారాయణం భక్తుల మనస్సులను భక్తి మయంగా మారుస్తున్నాయి.శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని విద్యాపీఠం ఆధ్వర్యంలో మరిన్ని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.

# పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

### – ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి – పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, తహసీల్దార్ లకు శిక్షణా కార్యక్రమం : జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : శాసనమండలి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని, అందుకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు.

సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానంపై ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు, తహసీల్దార్ లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలను నిర్వహించాలన్నారు. ఓటింగ్ గోప్యతను ఖచ్చితంగా అమలయ్యేలా చూడాలని, ఎన్నికల రోజు ముందు (ఈ నెల 26న) ఉదయం 09 గంటలకు జిల్లలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి సకాలంలో చేరుకొని, తమకు కేటాయించిన ఎన్నికల సామగ్రిని సరిచూసుకొని, ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 14 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకదానిని ఓటరు ఓటు వేయడానికి తమ వెంట తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఈ గుర్తింపు కార్డులలోని చివరి 4 అంకెలను సంబంధిత ఫార్మ్ లలో అధికారులు నమోదు చేయాలన్నారు. మొదటగా ఓటరు పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించగానే ఓటరు వివరాలను సరిపోల్చి, ఎడమ చేతి చూపుడు వేలుకు సిరాను పూయాలన్నారు. అందులు, ఆసక్తులు ఓటర్లకు సంబంధించి.. 18 సంవత్సరాలు నిండిన వారిని సహాయకులుగా ఓటు వేయడానికి అనుమతించాలన్నారు. వీరికి సాధారణానికి భిన్నంగా కుడి చేతి చూపుడు వేలుకి సిరాను రాయలన్నారు. వీరి నుంచి సంబంధిత ధృవీకరణను తీసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రారంభం కాగానే ప్రతి రెండు గంటలకోసారి నమోదైన ఓటింగ్ వివరాలను పైఅధికారులకు అందజేయాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే సామగ్రిని జాగ్రత్తగా నిర్దేశిత ప్రదేశాలకు చేర్చాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో తమ ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించి, ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరిస్తూ పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ ఏజెంట్ లను ఫార్మ్ 10 ద్వారా పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలని, ఫార్మ్ 16, పేపర్ సీల్ అకౌంట్, పీఓ డైరీలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని, బ్యాలెట్ బాక్స్ సీలింగ్ అనేది అత్యంత ప్రాధాన్యమైందని, సీలింగ్ విధానాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు.

వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షిస్తామని వెల్లడించారు. పీఓ ఇచ్చిన వాయిలెట్ పెన్ కాకుండా ఇతర రంగుల పెన్నులు వాడితే బ్యాలెట్ చెల్లుబాటు కాదని కలెక్టర్ స్పష్టం చేశారు.అంతకుముందు ఎన్నికలకు ముందు, పోలింగ్ సమయంలో, పోల్ తర్వాత నిర్వహించవలసిన విధులపై అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. పోలింగ్



ప్రక్రియకు వినియోగించే బ్యాలెట్ బాక్సులు, అన్ని రకాల ఫార్మ్ లతో పాటు నమూనా ఓటింగ్ ప్రక్రియను వివరించి, వారిచే సాధన చేయించి, అవగాహన కల్పించారు.అనంతరం అధికారుల సందేహాలను మాస్టర్ ట్రైనర్ తూప్రాన్




ఆర్డీవో జయ చంద్ర రెడ్డి నివృత్తి చేశారు.ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా సైన్సు అధికారి రాజిరెడ్డి , నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, తహసీల్దార్ లు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మధురానగర్‌లో 24 గంటల అఖండ హనుమాన్ చాలీసా పారాయణం

## నేడు లక్ష కదళీ ఫల అర్చన







వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీ హెచ్-బ్లాకులో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో సోమవారం 24 గంటలపాటు అఖండ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతోంది. ఆలయంలో మూడు రోజుల పాటు కొనసాగుతున్న మాఘమాస హనుమత్ వైభవ ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన సోమవారం ఈ కార్యక్రమాన్ని ఉదయం 7 గంటలకు ప్రారంభించారు. మంగళవారం ఉదయం 7 గంటల వరకు ఈ విధంగా అఖండ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం కొనసాగనుండగా, భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణం చేస్తూ భక్తి పారవశ్యంలో మునిగి తేలుతున్నారు. స్వామి వారి అద్భుత కావ్యాన్ని తనివి తీరా ఆస్వాదిస్తూ ఆయన కృపకు పాత్రులవుతున్నారు. ఈ సమయంలో ఇక్కడ ఇంత నిష్టతో కొనసాగుతున్న ఈ కార్యక్రమాన్ని హనుమత్ స్వామి వారు స్వయంగా తమతోపాటు ఉండి ఈ పారాయణ కార్యక్రమాన్ని వీక్షిస్తున్నారనే భావన తమలో కలుగుతోందని ఈ సందర్భంగా పలువురు భక్తులు పేర్కొనడం విశేషం. ఇక మంగళవారం ఉదయం 7:30 గంటలకు శ్రీ అభయాంజనేయ స్వామి వారికి విశేష పంచామృత అభిషేకం జరుగుతుందని, ఉదయం 9 గంటల నుండి లక్ష కదలి ఫల (అరటి పండ్ల) అర్చన విశేషముగా జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు పవన్ కుమార్ స్వామి పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరుగుతుందని, తిరిగి సాయంత్రం 6:30 గంటలకు స్వామి వారి తిరువీధి ఉత్సవ కార్యక్రమం జరుగుతుందని ఆలయ ధర్మకర్తలు తోటకూర నరసింహారావు, తోటకూర వెంకటరమణ తెలిపారు.

## సమాజంలో మేము సైతం అంటూ ఉస్మానియా ఆసుపత్రిలో

# శ్రమదానం చేసిన విప్రో కేర్స్ ఐ.టి. ఉద్యోగులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అది తెలుగు రాష్ట్రాల్లోనే అతిపెద్ద ధర్మాసుపత్రిగా పేరుగాంచిన ప్రభుత్వ ఆసుపత్రి. అక్కడి ఆసుపత్రికి నిత్యం ఆవుట్ పేషంట్,ఇన్ పేషంట్‌తోపాటు పేషంట్ సంబంధితులుకల్పి ప్రతి రోజు సుమారు రెండు వేల వరకు రోగులు,వారి సంబంధితులు వస్తుంటారు. దీంతో ఇక్కడి ఆసుపత్రి పరిసరాలు కాస్త గాడితప్పుతుంటాయి. దీనివల్ల రోగులు,వారి సంబంధితులు కూడ ఇక్కడ ఉండాలంటే కాస్త వెనుకడుగు వేస్తుంటారు. అందుకే విప్రో కేర్స్ ఐ.టి. ఉద్యోగులు వారంలో లభించే వీకెండ్ రోజులో సమాజానికి ఉపయోగపడేందుకుగాను శ్రమదానం ద్వారా తగిన పనులు చేసేందుకు నడుంబిగించారు. ఆ ఐ.టి. ఉద్యోగులు చేసిన పని ఏమిటంటే.... ఆసుపత్రిలోని గోడలకు బ్రష్‌తో అందంగా పెయింటింగ్ వేయడం,పరిసరాలను పరిశుభ్రంగా ఉండడంవంటి పనులు చేసి,సమాజ సేవలో తామేమి తక్కువ కామంటూ నిరూపించారు. ఇది అక్షరాల శనివారం ఉదయం ఉస్మానియా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో విప్రో కేర్స్ ఐ.టి. ఉద్యోగులు, హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఆసుపత్రి ఓ.పి.బ్లాక్సలోని గోడలకు



పెయింటింగ్ వేయడం, ఆసుపత్రి ఆర్.ఎం.ఓ.లు సూచించిన ప్రాంతాల గోడలవద్దకూడ అందంగా ఐ.టి. ఉద్యోగులు,హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ సిబ్బందికూడ తగిన భాగస్వామ్యంఅయి,ఈ శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని,ఆసుపత్రి పరిసరాలనుకూడ పరిశుభ్రం చేసి, రోగుల్లో,వారి బంధువుల్లో,ఆసుపత్రి డాక్టర్ల, సిబ్బందిచేత, శభాష్ అనిపించుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ వారినుద్దేశించి మాట్లాడుతూ నిత్యం కార్పొరేట్ కంపెనీల్లోని కంప్యూటర్లవద్ద ఎంతో బిజీగా గడుపుతూ విధులు నిర్వహించే ఐ.టి. ఉద్యోగులు, హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ స్వచ్ఛంధ సంస్థ సిబ్బంది శ్రమదానం కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని శ్రమదానం నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఐ.టి.విద్యార్థులు సమాజంలో తాముసైతం అంటూ నిరూపించారని, ఇది ఎంతో గొప్ప విషయమని ఆయన అభినందించారు. ఈ శ్రమదానం కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్, ఆర్.ఎం.ఓ. -1 డా.జయకృష్ణ, ఆర్.ఎం.ఓ. డా. మునవర్‌లుకల్పి 50కిపైగా ఐ.టి.ఉద్యోగులు,20 మంది హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ సిబ్బందికల్పి 100 లీటర్లతో ఆసుపత్రి పాత గోడలకు పెయింట్ వేసి,గోడలను అందంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో డి. భారతి, సభ్యులు నేహా,ప్రీతం, ఆరిఫ్,తేజా,దివ్య,స్వర్ణ,కౌసల్య,ఉషా,హేమంత్,సూ ఎర్‌వైజర్ వాజీద్ తితరులు పాల్గొన్నారు.

# బేబి జోనిత నృత్య ప్రతిభకు ప్రశంసలు!




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ఃభూమింగ్‌డేల్ నృత్యాలయ డాన్స్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు రవీంద్రభారతిలో తమ నృత్యప్రదర్శన ఇచ్చారు. బాలల ప్రతిభకు మరింత మెరుగు పర్చుకునేందుకు రవీంద్రభారతిలో జరిగే నృత్యసంబరాల్లో పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించింది భూమింగ్‌డేల్ సంస్థ.బేబి జోనిత(జోస్పిన్ బూమింగ్‌డేల్ నృత్యాలయ డాన్స్ అకాడమీ డైరెక్టర్ కుమార్తె బేబి జోనిత).భారత్ ఆర్ట్స్ అకాడమీ మహాశివరాత్రిని పురస్కరిం చుకుని నిర్వహించిన నృత్యసంబరాల్లో బేబి జోనిత తన నృత్యప్రతిభను చాటింది. సంస్థ బేబి జోనితను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించి అభినందించింది. భూమింగ్‌డేల్‌డైరెక్టర్ జోస్ఫిన్ ను సంస్థ ప్రశంసించింది. బాలలను కళాకారులుగా తీర్చిదిద్దుతున్నందుకు అభినందించారు అతిథులు.

# 'భంభం భోలే'...భారత్ ఆర్ట్స్ సంబరం!




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః భంభం భోలే-శీర్షికన భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా బాలల సంప్రదాయ నృత్యాలు విశేషంగా అలరించాయి.ఈ వేడుక రవీంద్రభారతిలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు లలిత ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.సుమారు 30మంది వివిధ నృత్య అకాడమీల గురువుల ఆధ్వర్యంలో వారి శిష్యబృందం నృత్యాంశాలను ప్రదర్శించారు. తుమ్మలపల్లి రామసత్యనారాయణ ,శ్రీవాణి-విక్రం, చకిలం స్వప్న శ్రీనివాస్ , 30మంది నృత్యగురువులు అతిథులుగా హాజరయ్యారు. నృత్యగురువులను, బాలలను సంస్థ తరఫున ఘనంగా సత్కరించి మెమెంటోలను ప్రదానం చేసారు.

# నృత్య గురువులకు సత్కారం




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ఃవిజయమాధవి సేవా సాంస్కృతిక అకాడమీ వ్యవస్థాపకులు నృత్యగురువు విజయమాధవి, విధిసాయిజ - ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సంప్రదాయ నృత్య,సంగీత వేడుకను నిర్వహించారు. రాందాసు తేజావత్ (అడిషినల్ డీసీపీ, ఈస్ట్ జోన్,ట్రాఫిక్), నటి రాగిణి, నటి జ్యోతిరెడ్డి, హెల్త్‌ఫిట్‌నెస్ మోటివేటర్ అనుప్రసాద్ అతిథులుగా హాజరయ్యారు. 13మంది నృత్యగురువులు అతిథులుగా హాజరయ్యారు. గురువులను, వారి శిష్యబృందాన్ని సంస్థ ఘనంగా సత్కరించింది. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఈ వేడుకలు జరిగాయి.

# ఘనంగా 'ప్రాజ్ఞిక' 9వ వార్షికోత్సవం!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ః ప్రాజ్ఞిక ఫౌండేషన్, ప్రాజ్ఞిక ఆర్ట్స్ అకాడమీ 9వ వార్షికోత్సవం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు.సంస్థ వ్యవాస్థపక అధ్యక్షులు ప్రవీణ్, ప్రధానకార్యదర్శి పారిజాత లు ఈ వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సీల్‌వెల్ కార్పొరేషన్(బండారు సుబ్బారావు), గంగోత్రి కల్చలర్ ఫౌండేషన్ సౌజన్యంతో ఈ వేడుకలను 'ప్రాజ్ఞిక' నిర్వహించింది.దేశభద్రతకై నిరంతర కృషిచేస్తున్న వైజ్ఞానికోత్తములకు ' ప్రాజ్ఞిక సీల్‌వెల్ ఎక్సలెన్సీ అవార్డు 2024' ను ప్రదానం చేసారు.శివపాల్ సింగ్, ఎంఎల్ నారాయణ,డా.ఎస్ఎస్ కళ్యాణ్ కమల్, డా.ఎన్వీ రామారావు, దయాకర్ రెడ్డి ముదిరెడ్డి-లకు ఈ అవార్డులను ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. పూర్వ స్టేట్ ఎలక్షన్ కమిషినర్ సీ. పార్థసారథి ఐఎఎస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దైవజ్ఞశర్మ, శరత్‌బాబు, మోహన్, పురుషోత్తం గౌడ్, మార్గం రాజేశ్ అతిథులుగా హాజరయ్యారు. మేరా భారత్ మహాన్ -శీర్షికన సీల్‌వెల్ స్వరాంజలి 12 పేరున ప్రముఖ గాయనీ గాయకులచే సినీసంగీత విబావరి నిర్వహించారు.సుజాత, పసుల లక్ష్మణ్ బి.శ్రీనివాస్,దేవాన్షి, షణ్ముఖ ప్రియ, లావణ్య, సరేశ్ కడలి, సింహ, ఏ.శ్రీనివాస్,సిద్ధు, కిషోర్,విక్కీ, సురేఖమూర్తి, మనోరమ -పాటలను ఆలపించారు.

# ప్రముఖ న్యాయవాది ఏఎల్ఎన్ రావు జీవితం ఆదర్శనీయం


## ఏఎల్ఎన్ రావు స్మారక క్రికెట్ పోటీల ప్రారంభోత్సవంలో జస్టిస్ బి. నగేష్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :న్యాయవాద వృత్తి విలువలను పాటిస్తూ, అంకితభావంతో, క్రమశిక్షణతో ఆధార్శంగా నిలిచినా సీనియర్ న్యాయవాది ఏఎల్ఎన్ రావు స్మారక క్రికెట్ టోర్నమెంట్ పోటీలు హైదరాబాద్, అంబర్ పెట్ క్రికెట్ గ్రౌండ్స్ లో హైదరాబాద్ సిటీ సివిల్ కోర్ట్స్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇండియన్ అసోసియేషన్ అఫ్ లాయర్స్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వి. కృష్ణ రావు సౌజన్యంతో రెండు రోజుల పాటు ఈ న్యాయవాదుల క్రికెట్ టోర్నమెంట్ పోటీలు జరగనున్నాయి. ముందుగా తెలంగాణ రాష్ట్ర హై కోర్ట్ జడ్జి బి. నగేష్ ఏఎల్ఎన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, బ్యాటింగ్ చేసి న్యాయవాదుల క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తాము చేసే పనుల్లో ఒత్తిళ్లకు గురికావద్దని, గెలుపు, ఓటమిలను మనసు మీదకు తీసుకోవద్దని, ఆటల్లో కానీ, ఏ వృత్తిలోనైనా కానీ నైపుణ్యం, సమర్ధత ఉన్నపుడు విజయం వర్తిస్తుందని అన్నారు. క్రీడలు మానసిక వికాసంతోపాటు మనుషుల మధ్య ఉన్న బేదాభిప్రాయాలు తొలిగిపోవడానికి దోహదపడుతాయని తెలిపారు. ఇండియన్ అసోసియేషన్ అఫ్ లాయర్స్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ ఏఎల్ఎన్ రావు న్యాయవాదిగా అందరి మన్ననలను పొందాడని అన్నారు. నీతి, నియమాలు కలిగిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అయన పేరున క్రికెట్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో హై కోర్ట్ జస్టిస్ నందికొండ నర్సింగ్ రావు, జెసిజె కీర్తి సింహ, బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్ గౌడ్, సభ్యులు దుస్సా జనార్ధన్, ఎమ్మెల్యే నవీన్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు ఏం. రామ్ చందర్ రావు, సి. దామోధర్వ్ రెడ్డి, ఇంజనీర్ ఇన్ చీఫ్ వి. ఎల్. ప్రవీణ్ కుమార్, సినీ నటి కావ్య, సిటీ సివిల్ కోర్ట్ బార్ అధ్యక్షులు వై. శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి డి. హర్షవర్ధన్, ఐఏఎల్ రాష్ట్ర నాయకులూ కెవిఎల్, జయశ్రీనివాస్, పి. రాములు, కె. నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో ముగిసిన 'కళాభావన ఆలోచనల కళ' కార్యశాల

## ప్రధాన శిక్షకుడిగా ప్రముఖ ఆర్కిటెక్ట్, అర్బన్ డిజైనర్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిశాంత్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్, హైదరాబాద్ లో 'కళా భావన ఆలోచనల కళ' అనే అంశంపై ఇటీవల నిర్వహించిన రెండు రోజుల కార్యశాల విజయవంతంగా ముగిసినట్టు కార్యక్రమ సమన్వయకర్తలు రమ్య గీతిక, ఏ.సంకీర్తన సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఇది విద్యార్థుల సృజనాత్మక ఆలోచన, ప్రభావవంతమైన ఆలోచనల అభివృద్ధిపై అవగాహనను మరింతగా పెంచడానికి రూపొందించినట్టు వారు తెలిపారు. ప్రముఖ ఆర్కిటెక్ట్, అర్బన్ డిజైనర్, నాగపూర్ లోని ప్రియదర్శిని ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఆర్చిటెక్చర్ అండ్ డిజైన్ స్టడీస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిశాంత్ హెచ్ మనాపురే ప్రధాన శిక్షకుడిగా వ్యవహరించారన్నారు. ఆర్కిటెక్చరల్ ప్రాజెక్టులపై అవగాహన ఏర్పరచడానికి, వాటిని విజయవంతంగా పూర్తిచేయడానికి శక్తివంతమైన సాధనంగా 'ఉన్నతంగా ఆలోచించడం' యొక్క ప్రాముఖ్యతను ప్రొఫెసర్ మనాపురే తొలి రోజు కార్యశాలలో నొక్కి చెప్పినట్టు తెలిపారు. కమ్యూనికేషన్ కళను మెరుగుపరచడంపై దృష్టి సారించి, విద్యార్థులు తమ ఆలోచనలను సమర్థవంతంగా తెలియజేయడానికి వీలు కల్పించిందన్నారు. రెండవ రోజు, థీసిస్ విద్యార్థుల కోసం రూపొందించిన ఇంటెన్సివ్, యాక్టివిటీ-ఆధారిత సెషన్ అని, ఇందులో ముఖాముఖి చర్చలు నిర్వహించినట్టు తెలిపారు. అస్పష్ట ఆలోచనలను ప్రభావవంతమైన భావనలుగా మార్చడంలో ఇది విద్యార్థులకు ఉపకరించిందన్నారు. ఈ ముఖాముఖి విధానం లోతైన అవగాహనను, అర్థవంతమైన మార్పిడిని పెంపొందించిందని, ఇందులో పాల్గొన్న వారందరి ఆసక్తిని రెట్టింపు చేసినట్టు తెలిపారు. ఈ కార్యశాల ఒక పరివర్తనాత్మక అభ్యాస అనుభ వంగా నిరూపిత ˇమైందని, విద్యార్థులను విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాలు, ఉచ్చారణలో స్పష్టత, వారి సృజనాత్మక దృక్పథాలను ఆచరణలోకి తీసుకురావడానికి ఆత్మవి శ్వాసంతో సన్నద్ధం చేసినట్టు కార్యక్రమ సమన్వయకర్తలు ఆ ప్రకటనలో పేర్కొ న్నారు.

# ఓఆర్ఎస్ఎల్ తయారీదారుల ఆధ్వర్యంలో 'డయేరియా సీ డార్ నహీ' క్యాంపెయిన్

## -రాబోయే 20 సంవత్సరాలలో ఐదేళ్లలోపు ఉన్న ఐదు మిలియన్ పిల్లలను చేరడమే లక్ష్యం




హైదరాబాద్, మేజర్ న్యూస్: చిన్నారులలో డయేరియా మరణాలను అరికట్టడమే లక్ష్యంగా 'డయేరియా సీ డార్ నహీ' క్యాంపెయిన్ ప్రారంభించినట్లు కెన్వ్యూ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ ఆనందనీ తెలిపారు. ఈ ప్రజారోగ్య క్యాంపెయిన్ పాపులేషన్ సర్వీసెస్ ఇంటర్నేషనల్ ఇండియా (పీఎస్ఐ ఇండియా)తో కలిసి చేస్తున్నామన్నారు. ఇటీవల వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆమోదిత ఫార్ములాతో రెడీ టు డ్రింక్ ఓఆర్ఎస్ ను ప్రారంభించామన్నారు. ఐదు మిలియన్ల 5 సంవత్సరాల లోపు చిన్నారులను 2సంవత్సరాలలో చేరుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ క్యాంపెయిన్ ఉత్తరప్రదేశ్, బీహార్లోని 10 జిల్లాల్లో డయేరియాతో మృతి చెందే శిశువుల సంఖ్యను తగ్గించేందుకు, ఆరోగ్య పరిరక్షణను మెరుగుపరిచేందుకు కృషి చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం భారత ప్రభుత్వ 'స్టాప్ డయేరియా క్యాంపెయిన్'కు తోడ్పాటు అందిస్తూ.. దేశంలో డయేరియాతో చనిపోయే చిన్నారుల సంఖ్యను జీరోకు తీసుకెళ్లే లక్ష్యాన్ని సాధించేందుకు పిల్లలకు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కెన్వ్యూ (ఓఆర్ఎస్ఎల్ తయారీదారులు), పీఎస్ఐ ఇండియా, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, స్థానిక ఆరోగ్య అధికారులతో కలిసి సమగ్ర డయేరియా నిర్వహణ ప్రణాళికను అమలు చేయనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమాజంలో డయేరియా నిర్వహణపై అవగాహన పెంచనున్నామని తెలిపారు. డయేరియా నిర్వహణలో కీలక పాత్ర పోషించే ఆరోగ్య కార్యకర్తలు (ఆశా) సామర్థ్యాన్ని పెంచడం ముఖ్యమన్నారు. డయేరియా కేసులను తొందరగా గుర్తించడం, ఐదేళ్ల లోపు పిల్లలకు ఒరల్ రీహైడ్రేషన్ సాల్ట్స్ (ఓఆర్ఎస్), జింక్ పంపిణీ చేయడం ద్వారా సమగ్ర చికిత్స అందించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉత్తర ప్రదేశ్‌లోని బదౌన్, మథుర, ఉన్నావో, మోరాదాబాద్, గోండా, శ్రావస్తి, ఫిరోజాబాద్, బీహార్‌లోని సుపౌల్, దర్భంగా, పూర్ణియాలో అమలు చేయనున్నామన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సూచించిన ఒరల్ రీహైడ్రేషన్ సాల్ట్స్ (ఓఆర్ఎస్) డయేరియా చికిత్సకు బంగారు ప్రమాణంగా (గోల్డ్ స్టాండర్డ్) పరిగణించబడుతుందన్నారు. అయినా, తక్కువగా సూచించబడుతుందన్నారు. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే-5 (2019-21) ప్రకారం.. ఐదేళ్లలోపు పిల్లలకు ఓఆర్ఎస్ అందించబడే శాతం క్రమంగా మెరుగుపడుతుందన్నారు. ఇది 60.6శాతంగా ఉందని, అయిమా తక్కువగానే ఉందన్నారు. ఉత్తర ప్రదేశ్‌లో డయేరియాతో బాధపడుతున్న పిల్లల్లో మూడింట రెండు వంతుల మంది (63 శాతం) తక్కువ నీరు తాగడం లేదా పూర్తిగా తాగకపోవడం అన్నారు. ఇది సమగ్ర డయేరియా నిర్వహణ పద్ధతుల అవసరాన్ని స్పష్టంగా చూపిస్తుందన్నారు. ఓఆర్ఎస్ఎల్ మా ప్రతిష్టాత్మక ఎలెక్ట్రోలైట్ బ్రాండ్ అన్నారు. అధునాతన హైడ్రేషన్ ఫార్ములేషన్‌లతో ఫ్లూయిడ్, ఎలెక్ట్రోలైట్‌లు, ఎనర్జీ సంబంధిత శాస్త్రాన్ని ముందుకు తీసుకెళుతుందన్నారు. ఈ సందర్భంగా పీఎస్ఐ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ముకేశ్ కుమార్ శర్మ మాట్లాడుతూ డయేరియా నివారణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు, శుభ్రత ప్రమాణాల ప్రచారం, పోషకాహార అలవాట్లను ప్రోత్సహించడం, ఓఆర్ఎస్ వినియోగాన్ని పెంపొందించడం వంటి చర్యలు అభినందనీయం అన్నారు. పీఎస్ఐ ఇండియా నేషనల్ హెల్త్ మిషన్, భారత ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలకు విశ్వసనీయ భాగస్వామిగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిని విస్తరించేందుకు, డయేరియా మరణాలను తగ్గించేందుకు కట్టుబడి ఉందన్నారు

# స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి మొహమ్మద్ ముస్తాక్ అలీని గెలిపించండి

### - ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ విజ్ఞప్తి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ప్రజాసమస్యల పరిష్కరంలో ముందుండే విద్యావంతుడు, మైనారిటీ బీసీ సామజిక వర్గానికి చెందిన ప్రజా గొంతుక, ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి అయినా మొహమ్మద్ ముస్తాక్ అలీ నీ గెలిపించాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ పిలుపునిచ్చారు. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మొహమ్మద్ ముస్తాక్ అలీ కు ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పటికే మద్దతు ప్రకటించిందని పేర్కొన్నారు. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ లలో ఆప్ శ్రేణులు మొహమ్మద్ ముస్తాక్ అలీ గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థి, నిరుద్యోగ, దళిత, మైనారిటీ, బీసీ సంఘాలు, ప్రజా సంఘాలు ఆయనకే మద్దతు ప్రకటించాయని అన్నారు. బిసి, ఎస్.సి, ఎస్.టి లను విస్మరించి ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ లు రెడ్డి సామాజిక వర్గానికే పెద్ద పీట వేయడం దుర్మార్గమన్నారు. ఓటుకు 5 వేలు, 2 వేలు ఆశజూపి గ్రాడ్యుయేట్ ఓటర్లలకు ప్రలోభాలకు కాంగ్రెస్, బీజేపీ లు గురిచేస్తున్నాయని అయన ఆరోపించారు. గ్రాడ్యుయేట్ ఓటర్ల ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిజాయతీగా తమ ఓటు హక్కు ను వినియోగించుకోవాలన్నారు. బీసీ నినాదంతో దూసుకెళ్తున్న బీసీ బిడ్డగా పోటీలో ఉన్న స్వతంత్ర అభ్యర్థి మొహమ్మద్ ముస్తాక్ అలీ ను గ్రాడ్యుయేట్ ఓటర్లు సీరియల్ నెంబర్ 43, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఓటర్లు మొహమ్మద్ ముస్తాక్ అలీ ఎమ్మెల్సీ గా గెలిపిస్తే శాసన మండలిలో ప్రజల గొంతుకగా, ప్రజాసమస్యల పరిస్కారం కోసం గళమెత్తుతాడని డాక్టర్ దిడ్డి సుధాకర్ చెప్పారు.

# తెలంగాణలో ఋతు పరిశుభ్రత కార్యక్రమానికి తన మద్దతును తెలిపిన జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లెర్నింగ్ కర్వ్ ఫౌండేషన్ సహకారంతో తెలంగాణలో ఋతు పరిశుభ్రతను ప్రోత్స హిం చేందుకు విశేషమైన చర్య తీసుకుంది. పెద్దపల్లి, యాదాద్రి, వరంగల్ గ్రామీణ, గిరిజన జిల్లాల్లోని 27 ప్రభుత్వ పాఠశాలల్లో 8,100 మంది విద్యార్థినులకు ప్రయోజనం కల్పించే ఈ కార్యక్రమాన్ని యాదాద్రి జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం , భువనగిరిలో ప్రారం భించారు. 'ప్రాజెక్ట్ డిగ్నిటీ' లో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం, తక్కువ ఆదాయ నేపథ్యం గల విద్యార్థినులలో ఋతు ఆరోగ్య నిర్వహణను మెరుగుపరచడానికి సమగ్ర మద్దతును అందించడంపై దృష్టి సారించింది. ఇందులో పారిశుద్ధ్య మౌలిక సదుపాయాల ఏర్పాటు, పరిశుభ్రత సామగ్రి పంపిణీ, అవగాహన కార్యక్రమాలు మరియు ఆరోగ్య శిక్షణలు అందించబడతాయి. ఈ ప్రాజెక్ట్, తెలంగాణ జిల్లా విద్యాధికారి మరియు బాలికల అభివృద్ధి అధికారి సహకారంతో ఈ ప్రాజెక్ట్ అమలు చేయబడుతోంది.జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ జయశ్రీ బాలకృష్ణ,, మాట్లాడుతూ , "సరైన ఋతు పరిశుభ్రత నిర్వహణ యువతుల విద్య మరియు సమగ్ర శ్రేయస్సుకు కీలకం. జీఐసీ రీ లో, మేము కమ్యూనిటీలపై శాశ్వత ప్రభావాన్ని చూపే కార్యక్రమాలను మద్దతు ఇవ్వడానికి నిబద్ధంగా ఉన్నాము. అవసరమైన పరిశుభ్రత ఉత్పత్తులు మరియు అవగాహన కార్యక్రమాలను అందించడం ద్వారా, వనరుల కొరత కారణంగా ఏ విద్యార్థినికి కూడా విద్యలో అంతరాయం కలగకుండా చూడడమే మా లక్ష్యం. ఈ అర్ధవంతమైన మార్పును ముందుకు తీసుకెళ్లేందుకు లెర్నింగ్ కర్వ్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేయడం మాకు గర్వంగా ఉంది."ఋతు పరిశుభ్రత ఉత్పత్తులకు ప్రాప్యతను నిర్ధారించడం ద్వారా, ఈ కార్యక్రమం సమాన విద్యా అవకాశాలను ప్రోత్సహించడంతో పాటు, కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది మరియు స్వచ్ఛమైన మరియు పర్యావరణ అనుకూలంగా ఉండేలా పారవేయడం కోసం సరైన వ్యవస్థలను ఏర్పాటు చేయడం ద్వారా మంచి పారిశుద్ధ్య పద్ధతులను ప్రోత్సహిస్తుంది. అని అన్నారు.

### ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఒకే కాన్పులో

# ముగ్గురు చిన్నారుల జననం సురక్షితంగా తల్లి పిల్లలు

## సంతోషం వ్యక్తం చేసిన ఆసుపత్రి సూపరిండెంట్ అన్నపూర్ణ



గజ్వేల్ మేజర్ న్యూస్ :గజ్వేల్ లోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఓ మహిళ సోమవారం ఒకే కాన్పులో ముగ్గురు చిన్నారులకు జన్మనిచ్చింది. గజ్వేల్ నియోజకవర్గం లోని ములుగు మండలంలోని అడవి మసీదు గ్రామానికి చెందిన కుక్కునూరి నర్సింలు, నాగరత్న దంపతులకు పెళ్ళైన ఏడు సంవత్సరాలకు గర్భం దాల్చింది. గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం మొదటి కాన్పులోనే ముగ్గురు పిల్లలు (ఇద్దరు మగ, ఒక ఆడబిడ్డ)లకు జన్మనివ్వడంతో వారి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, ఆర్ఎంఓ డాక్టర్ రాము మాట్లాడుతూ ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, తమ ఆసుపత్రిలో మహిళకు జరిగిన కాన్పులో ముగ్గురు పిల్లలు జన్మించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇందుకు కృషి చేసిన డాక్టర్ మంజుల, డాక్టర్ త్రివేణి అనస్థీషియా సుశీల , అఫ్రోజ్, ఓటీ సిబ్బందిని అభినందించారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

- జిల్లా అధికారుల సమన్వయంతో కలిసి ఎన్నికలు నిర్వహిస్తున్నాం
- 163 BNSS- 2023 సెక్షన్ అమలు
- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్

గజ్వేల్ మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల 27న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలు 40, లొకేషన్లు 23, టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు 27, లొకేషన్లు 27. మొత్తం పోలింగ్ స్టేషన్లు 67 అన్ని పోలింగ్ స్టేషన్లకు నెంబర్ మార్క్ చేయడం జరిగింది. పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ జియో ట్యాగింగ్ పూర్తి చేయడం జరిగింది. రూట్ మొబైల్స్ 08, స్ట్రైకింగ్ ఫోర్స్ 24, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ 03, ఎఫ్ఎస్టి, విఎస్టి టీమ్స్ 45, ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి ఏసీపీలు 03, సిఐలు 10, ఎస్ఐలు 27, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్లు 67, కానిస్టేబుళ్లు 312, మొత్తం పోలీస్ అధికారులు సిబ్బంది 419 మంది అధికారులు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, సిఐలు సర్కిల్ పరిధిలో ఏసీపీలు డివిజన్ పరిధిలో బందోబస్తు పర్యవేక్షణ చేస్తారని కమిషనర్ తెలిపారు.

163 BNSS-2023 సెక్షన్ అమలు

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 27-02-2024 నాడు ఉన్నందున. ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు గాను, ఈనెల 25-02-2025 సాయంత్రం 4:00 గంటల నుండి 28-02-2025 ఉదయం 8:00 గంటల వరకు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల చుట్టూ 163 BNSS-2023 సెక్షన్ అమలు చేస్తున్నట్లుగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్ సోమవారం ఉత్తర్వులు జారీ చేసినారు.



1.పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల చుట్టూ 163 BNSS- సెక్షన్ అమలులో ఉంది

2ఐదుగురు కానీ అంతకంటే ఎక్కువమంది కానీ గుంపులు గుంపులుగా తిరగవద్దు.

3. పార్టీ జెండాలు పార్టీ గుర్తులు ప్లే కార్డ్స్ ధరించవద్దు ప్రదర్శించవద్దు.

4.మైకులు లౌడ్ స్పీకర్లు వాడరాదు పాటలు ఉపన్యాసాలు ఇవ్వకూడదు.

5. ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటివి నిర్వహించడం నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని. పోలీస్ కమిషనర్ తెలిపారు. పట్టభద్రులు, టీచర్లు పోలీసుల సలహాలు సూచనలు పాటించి ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలని సూచించారు.

## అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన దుబ్బాక మిరుదొడ్డి పట్టణ విద్యార్థులు

దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో దుబ్బాక మిరుదొడ్డి పట్టణం విద్యార్థులు వారి ప్రతిభ సత్తా చాటారని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. విషన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ లోని సరూర్ న గర్ ఎల్బీ ఇండోర్ స్టేడియంలో అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. ఈ కరాటే పోటీలకు ఇండియా ఆస్ట్రేలియా శ్రీలంక అమెరికా తో పాటు సుమారు 4-5 దేశాలకు చెందిన 2000 మంది విద్యార్థులు పాల్గొన్నట్టు తెలిపారు. ఈ కరాటే పోటీల్లో




సిద్దిపేట జిల్లాకి చెందిన 24 మంది విద్యార్థులు 11 గోల్డ్ మెడల్స్ 9 సిల్వర్ మెడల్స్ 5 బ్రౌన్జ్ మెడల్స్ సాధించారని మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట్ మోడల్ స్కూల్ శ్రీనిధి లక్షిత మనస్విని గోల్డ్ మెడల్స్ జ్ఞాన శ్రీ, కీర్తి శ్రీ, మనస్విని దీన టి మనస్విని భార్గవి




సిల్వర్ మెడల్స్ మధుక్షర బ్రౌన్జ్ మెడల్ దుబ్బాక గర్ల్స్ హై స్కూల్ లక్షిత గోల్డ్ మెడల్. సరస్వతి గ్లోబల్ స్కూల్ సృజన గోల్డ్ మెడల్ మాస్టర్ మైండ్ స్కూల్ హర్షవర్ధన్ గోల్డ్ మెడల్.దుబ్బాక గాయత్రి వివేకానంద విద్యాలయం మనశ్విన్ బ్రౌన్జ్ మేడల్. దిశా స్కూల్ అరోవ్ బ్రౌన్జ్ మేడల్. మిరుదొడ్డి మండలంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు గోల్డ్ మెడల్స్ హర్షిత అక్షయ ఏ శ్రేష్ట, రేవతి ఎం శ్రేష్ట. సిల్వర్ మెడల్స్ సమీరా సుస్మిత శ్రీజ. బ్రౌన్జ్ మెడల్ సాధించారు.ఈ పథకాలు సాధించిన విద్యార్థులను శిక్షణ అందించిన మాస్టర్ బూరని శ్రీకాంత్ ను లచ్చపేట మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బుచ్చిబాబు పిటి రవీందర్ మిరుదొడ్డి మోడల్ స్కూల్ అర్చన ప్రియదర్శిని పి టి దేవరాజు సరస్వతి గ్లోబల్ స్కూల్ వెంకట్ రెడ్డి సురేందర్ అలానే పాఠశాల సిబ్బంది అభినందించారు.

## మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి మైనంపల్లి కి ఆహ్వానం..



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో యాదవ కులస్తుల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని సోమవారం యాదవ కుల సంఘ సభ్యులు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ యాదవ కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన చల్మేటి నరేందర్




రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రానికి చెందిన చింతాకుల రాజు(40) మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామస్థుడు ప్రముఖ సంఘ సేవకుడు చల్మేటి నరేందర్ మృతుని కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు సిద్ధరాంరెడ్డి,గరుగుల సుధాకర్, గేరుగంటిబాబు,జాల పోచయ్య,మహేష్,బక్కోళ్ల నర్సింలు, పర్శరాములు,తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడాకారులకు టీ షర్ట్ ల పంపిణీ



మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామ క్రికెట్ క్రీడాకారులను అభినందిస్తూ గ్రామానికి చెందిన దంత వైద్యులు బోయిని దయానంద్ క్రీడాకారులకు సోమవారం టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్దూరు మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ క్రీడల్లో వల్లంపట్ల క్రీడాకారులు ప్రథమ బహుమతి కప్పు సాధించడంతో వారిని అభినందిస్తూ వారికి టీ షర్టులను అందించడం జరిగిందని అన్నారు. రాబోవు రోజుల్లో కూడా ఇలాంటి క్రీడల్లో గ్రామ క్రీడాకారులు మరిన్ని కప్పులు సాధించి ఊరికి పేరు ప్రతిష్టాలు తీసుకురావాలని సూచించారు. అనంతరం టీ షర్టులు పంపిణీ చేసిన దంత వైద్యులు బోయిని దయానంద్ ని క్రీడాకారుల శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వేల్పుల రమేష్, సీనియర్ క్రీడాకారులు ఎండి రజాక్, గుండె గోని రాజు గౌడ్, టి భువనచంద్ర, వేల్పుల పవన్, మేడిచెల్మి రాజేష్, విజయ్, వినోద్, వినయ్, క్రీడాకారుల తదితరులు పాల్గొన్నారు.